## క్లుప్తంగా

### రేపు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన

కాకినాడ సిటీ: ఎస్సీ, ఎస్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ప్రత్యేక స్పందన నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం 4 నుంచి 5 గంటల వరకు ఉద్యోగుల గ్రీవెన్స్ కలెక్టరేట్ స్పందన హాల్‌లో నిర్వహిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

### విద్యార్థుల మధ్య పోటీతత్వం అవసరం



పోటీల్లో ప్రతిభ చూపిన చిన్నారులు

బాలాజీచెరువు: విద్యార్థుల మధ్య పోటీతత్వాన్ని అలవర్చాలని ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్ హిమబిందు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ కాకినాడ నిర్వహించిన ఫ్యాషన్ షోలో ప్రతిభ చూపిన విద్యార్థులను బుధవారం అభినందించారు. తమ పాఠశాలకు చెందిన పి.సాన్విహం సిని నర్ సెక్షన్, జూనియర్ విభాగంలో పి.హన్విక జనిత్ మొదటి బహుమతి, పి.హస్విత నిత్యశ్రీ బహుమతి, వెస్ సీనియర్స్ విభాగంలో ఎస్‌పీ వెంకటలలిత చరణ్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా వీరిని లయన్స్‌క్లబ్ సభ్యులతో పాటు ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ ఎస్.పూర్ణచంద్రరావు అభినందించారు.

### వచ్చేనెల 5న మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్



ఫ్యామిలీ క్రిస్మస్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

కరప: స్థానికంగా డిసెంబరు 5న నిర్వహించే మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలని ఆ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ పి. డేవిడ్‌రాజు కోరారు. కరపలోని శాంతి బాప్టిస్ట్ చర్చిలో బుధవారం మండల పాస్టర్స్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టర్లు తమ కుటుంబసభ్యులతో కలసి రావాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ మేరకు సెలబ్రేషన్స్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.శామ్యూల్‌రాజు, వైస్ ప్రెసిడెంట్ జి.పాల్‌ప్రసాద్, కోశాధికారి కె.ఆనంద్‌బాబు, కె.అబ్రహం, వై.జాన్, కె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు. జనరల్ సెక్రటరీ పి.ప్రసాద్

### మందకృష్ణ మరోసారి మోసం చేశారు

కాకినాడ సిటీ: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన మాదిగల విశ్వరూప సభ ద్వారా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మరోసారి మాదిగలను మోసం చేశారని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేపూడి శ్యాంబాబు విమర్శించారు. బుధవారం కాకినాడలో జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల విశ్వరూప సభలో ప్రధాని మోదీని పిలవడం ద్వారా మాదిగలను మోసం చేశారన్నారు. ప్రధాని మోదీ 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పారన్నారు. వెంటనే వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ జారీ చేసి జరగబోయే చట్టసభలో ప్రవేశపెట్టాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గొడత విజయకుమార్, మద్దాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ పటాల వితరణ

కరప: మండలం గురజనాపల్లిలోని పబ్లిక్ పాఠశాలకు జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు, పీఎం మాణిక్యాంబ రూ.8 వేల విలువైన మ్యాప్‌లు అందజేశారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఉన్న 13 తరగతి గదుల్లో రాష్ట్ర, దేశ, ప్రపంచ పటాలు (మ్యాప్‌లు) 40 ఫ్లెక్సీలు పాఠశాల హెచ్ఎం ఎ.సాయిమోహన్‌కు సర్పంచ్ ఎ.శ్రీనివాసరావు ద్వారా అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ పి.వీరబాబు, ఉపాధ్యాయులు వీవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడిగా భవిష్యత్‌కు గ్యారంటీ

కాకినాడ రూరల్: టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ఉమ్మడిగా భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం చేపడతామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలియజేశారు. కాకినాడ రమణయ్యపేట బోట్‌క్లబ్ ఎదురుగా కృషిభవన్‌లో బుధవారం ఉదయం నియోజకవర్గ టీడీపీ, జనసేన నాయకులు ఉమ్మడి మేనిఫెస్టో ప్రణాళికే ధ్యేయంగా ఆత్మీయ సమావేశం పేరిట భేటీ అయ్యారు. సుమారు మూడు గంటల పాటు చర్చించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు పార్టీల నాయకులు కలిసి పని చేస్తాయని తెలిపారు. జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ మాట్లాడుతూ పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయకుడు ఆదేశం మేరకు ఈ సమావేశం నిర్వహించామన్నారు.

# వృత్తికి 'చేదోడు'

- ఏటా రూ.10 వేల ఆర్థిక సాయం
- రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు మేలు
- నాలుగు విడతల్లో 1466 మందికి రూ.1.46 కోట్ల లబ్ధి



యండమూరులో దుస్తులు ఇస్త్రీ చేస్తున్న సత్యనారాయణ





వేములవాడలోని సెలూన్

కరప: గతంలో ఎవరూ చేయలేనిది రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న చేదోడు పథకం దర్జీలు, రజకులు, నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఒక పక్క ఆర్థిక ఇబ్బందులు, మరోపక్క జీవనపోరాటంలో వెరసి వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కాలానికి తగ్గట్టుగా ఫ్యాషన్ ప్రపంచం పరుగులు పెడుతుంటే దానికి తగ్గట్టు వృత్తిలో వైవిధ్యం సాధించడానికి ఆయా వర్గాలకు ఆసరా ఎంతైనా అవసరం. అందుకు అవసరమైన చేదోడుకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారికి అండగా నిలిచారు. ఈ పథకం ద్వారా షాపులున్న నాయీ బ్రాహ్మణులకు, దర్జీలకు, రజకులకు ఏడాదికి రూ.10 వేల వంతున రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా వారి గ్రామాల్లోనే ఉంటూ చేతి వృత్తులు చేసుకుని పని కల్పించుకోవడానికి వెసులుబాటు కల్పించి, చేదోడు అందించి ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోంది.

మండల పరిధిలో 23 గ్రామాలు ఉండగా నాలుగేళ్ల నుంచి ఏటా 'జగనన్న చేదోడు' కోసం 450 మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. అర్హులను గుర్తించి రూ.10 వేల వంతున ఆర్థిక సాయం అందిస్తున్నారు. వృత్తిపని ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటున్న తమలాంటివారి గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచించడమే కాకుండా ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సీఎం జగన్‌కు ఎన్నటికీ మరువలేమని దర్జీలు, నాయీ బ్రాహ్మణులు, రజకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### మండల పరిధిలో 1,466 మందికి ప్రయోజనం



మండల పరిధిలో జగనన్న చేదోడు పథకం ద్వారా 1,466 మందికి ప్రయోజనం చేకూరింది. ఇంతవరకూ నాలుగు విడతల్లో రూ.1,46,60,000 లబ్ధిపొందారు. మొదటి విడతలో 331 మందికి రూ.33.10 లక్షలు, రెండో విడతలో 308 మందికి రూ.30.8 లక్షలు, మూడో విడతలో 384 మందికి రూ.38.40 లక్షలు, నాలుగో విడతలో 443 మందికి రూ 44.3 లక్షలు ఆర్థిక సాయం అందించాం.

– కె.అప్పారావు, ఎంపీడీఓ, కరప

### జగనన్నకు రుణపడి ఉంటాం



వృత్తిపని చేసుకుంటూ జీవిస్తున్నాం. పూర్వస్థాయిలో పనిలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇంతవరకూ ఏ ప్రభుత్వం ఆలోచించని విధంగా ముఖ్యమంత్రి జగన్ మాలాంటి వారికి ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయం చేస్తున్నారు. నాలుగేళ్లలో రూ.40 వేలు ఇచ్చారు. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– శీలం వీర వెంకట సత్యనారాయణ, యండమూరు

### ఆర్థిక సాయంతో మేలు



గ్రామీణప్రాంతంలో అంతంత మాత్రంగా ఉన్న క్షురక వృత్తితో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వారంలో నాలుగు రోజులకు మించి పని ఉండటంలేదు. మాలాంటి వారికి ప్రభుత్వం ఆర్థిక సాయమందించడంతో ఎంతో మేలు జరుగుతోంది. ముఖ్యమంత్రి జగన్‌కు, ఎమ్మెల్యే కన్నబాబుకు మద్దతుగా ఉంటాం.

– ద్రాక్షారపు వెంకటేష్, వేములవాడ

# పేదల పక్షాన సీఎం జగన్

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- గంగనాపల్లిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'



గంగనాపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు



కొరుపల్లిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు

కాకినాడ రూరల్: పేదల పక్షాన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. మండలంలోని గంగనాపల్లి సచివాలయం – 1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. సర్పంచ్ గీసాల మహాలక్ష్మి అధ్యక్షతన అధికారులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిని తెలియజేశారు. సచివాలయం పరిధిలో మొత్తం రూ.18.25 కోట్లు సంక్షేమ పథకాలు అందించామని, సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో పేదల పక్షాన ఉన్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. అంతకు ముందు సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఎంపీటీసీ చవ్వాకుల గనిలక్ష్మి, మండల నోడల్ అధికారి, ఈఓ పీఆర్అండ్ ఆర్డీ రామానుజనేయులు, పంచాయతీ కార్యదర్శి గోవిందరాజు, ఉప సర్పంచ్ ముమ్మిడి సుభాష్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, పొంగ్రంగి రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ధ్వజ స్తంభం కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎమ్మెల్యే కన్నబాబు ఆవిష్కరించి, ఏపీకి జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు.

**సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

కరప: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి కోరారు. మండలం కొరుపల్లిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, అనుభవజ్ఞుడైన మా సీఎం మేటైన పనితీరుకు కన్నబాబు ప్రాధాన్యత దృష్టితో చేస్తున్నారని ఎన్నికల్లో గెలిపించడం ద్వారా జగనన్నకు మద్దతుగా ఉండాలన్నారు. నోడల్ అధికారి, ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న వివిధ సేవలను, సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు మాట్లాడుతూ 25 డీబీటీ, 4 నాన్ డీబీటీ, 4 ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంల ద్వారా కొరుపల్లి సచివాలయం పరిధిలో కొరుపల్లి, జెడ్.భావారం గ్రామాల్లో రూ.27.37 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ముందుగా సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. తర్వాత గ్రామ కూడలిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, పార్టీనాయకులు, గ్రామ వలంటీర్లతో కలసి ఇంటింటికి తిరిగి ఏపీకి జగనే ఎందుకు కావాలి బుక్‌లెట్లను అందజేసి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఎవరైనా సంక్షేమ పథకాలు రాకపోతే వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టంకట్టాలని కోరారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు దేవిశెట్టి సూర్యప్రకాశరావు, నాయకులు పెంకే సత్తిబాబు, కొత్త రవి, కోలా శ్రీనివాస్, కార్యదర్శి పి.ఆ మామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి
- 14వ డివిజన్ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్



సమాచార బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాల చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగన్నాథపురం 14వ డివిజన్ పరిధిలోని ముల్లారమ్మ ఆలయం వద్ద జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారంపూడి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సంబంధించిన ప్రచార బోర్డును ఎమ్మెల్యే ద్వారంపూడి ఆవిష్కరించారు. గత ప్రభుత్వంలో వేట నిషేధ సమయంలో ఇచ్చే పరిహారాన్ని సైతం సకాలంలో ఇవ్వకుండా మత్స్యకారులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిహారం మొత్తాన్ని పెంచి నిషేధం అమలు జరిగే రోజునే నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. వీటితో పాటు మత్స్యకార సామాజిక వర్గానికి అన్ని విధాల అండగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఎంతో రాజకీయ ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో కూడా మరోసారి ఆదరించి సీఎం జగన్‌ను రెండోసారి కూడా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన సీఎం జగన్ కోరారు. ప్రజలను దగా చేసిన గత ప్రభుత్వం అని బేరీజు వేసుకుని ప్రజలు జగనన్‌ను ఆదరించాలని కోరారు. తప్పుడు వాగ్దానాలతో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వస్తున్న చంద్రబాబు, కొండబాబులను నమ్మి మోసపోవద్దని ద్వారంపూడి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తన హయాంలో సొంత ఆస్తులను కూడబెట్టుకున్నారే తప్ప పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేకపోయారన్నారు. దమ్ముకార్యకలాపాల వల్ల సముద్ర వేటను జీవనాధారంగా చేసుకునే మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఓఎన్‌జీసీ వంటి సంస్థల ద్వారా పరిహారం ఇప్పేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉప్పాడ తీరంలో మరోసారి గెలిపించుకుంటే పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. గడచిన నాలుగున్నర ఏళ్లలో 14వ డివిజన్‌కు సంక్షేమ పథకాల ద్వారా రూ.49 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. సమావేశం అనంతరం సచివాలయ పరిధిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర విద్యాసాగర్, కాకినాడ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, సార్ట్ సిటీ మాజీ ఛైర్మన్ అల్లి రాజబాబు, రాష్ట్ర పరిశీలకులు బొడ్డు ప్రభాకర్ రావు, హెచ్‌ఎమ్‌ఎస్ అధ్యక్షుడు అంగాని సత్తిబాబు, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు కర్రి పాపారాయుడు పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో మానసిక వికాసం



గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని రమణయ్యపేటలో పుస్తకాల పంపిణీ



గాంధీనగర్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న బాల మందిరం అధ్యక్షుడు గోపాలకృష్ణ తదితరులు

కాకినాడ రూరల్: గ్రంథాలయాలతో మానసిక వికాసం కలుగుతుందని విశ్రాంత గ్రంథాలయ అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ వికాస పరిణామకు, మానవుని సర్వతోముఖ వికాసానికి గ్రంథాలయాలు దోహదం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయన్నారు. అనంతరం పుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, గల్లా సుబ్బారావు, రెడ్డం రాజా తదితరులు పాల్గొన్నారు.

**పుస్తకాలు విజ్ఞాన ద్వారాలు**

బాలాజీచెరువు: విద్యార్థులు, యువతలో పుస్తక పఠనాసక్తి పెంపొందించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీవీఎస్ఎస్‌వీ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన ప్రసంగించారు. మాట్లాడుతూ గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాల వంటివన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ గ్రంథాలయాలను సందర్శించడం అలవాటు చేసుకోవాలని, నగరానికి గాంధీనగర్ గ్రంథాలయం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.


**గాంధీనగర్ శాఖలో..**

గాంధీనగర్ శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బాల మందిరం అధ్యక్షుడు అంగర గోపాలకృష్ణ పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దొమ్మేటి సుధాకరరావు, లైబ్రేరియన్ ముబంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పుస్తక ప్రదర్శన**

కరప: వేళంగి ఉప గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఈ పుస్తక ప్రదర్శనను లైబ్రేరియన్ పోట్నీడి వెంకటలక్ష్మి ప్రారంభించారు. వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థులు, పరిసర గ్రామాలనుంచి పాఠకులు వచ్చి పుస్తకప్రదర్శను తిలకించారు. జూనియర్ కళాశాల లైబ్రేరియన్ ఎస్.సుబ్బారెడ్డి, కె.రాంబాబు, గరగ కాశీ తదితరులు పాల్గొన్నారు. కరప లైబ్రరీలో కూడా వారోత్సవాలను పురస్కరించుకుని రికార్డు అసిస్టెంట్ ఎన్ఎన్ఎస్ ఫణికుమార్ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. హైస్కూలు హెచ్ఎం యు.లీలా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫ్రెండ్స్ టు సపోర్ట్' పోస్టర్ ఆవిష్కరణ



18వ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్

కాకినాడ క్రైం: ఉచిత రక్తదాన సేవా సంస్థ 'ఫ్రెండ్స్ టు సపోర్ట్' పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత, సంకురాత్రి ఫౌండేషన్, శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రుల చైర్మన్ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రక్తదాన సేవల్లో ప్రపంచంలోనే మేటిగా రాణిస్తున్న ఫ్రెండ్స్ టు సపోర్ట్ సంస్థ అపద వేళ ఎందరికో ఆపద్బాంధవిగా నిలిచిందన్నారు. జిల్లా మూలాలతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు హైదరాబాద్ కేంద్రంగా ఏడు దేశాల్లో సేవలందించడం ద్వారా జిల్లాకు మంచి కీర్తిని కట్టబెట్టిందన్నారు. సంస్థను ఏర్పాటు చేసి 18 ఏళ్లు నిండిన సందర్భంగా ఆవిష్కరించిన పోస్టర్ రక్తదాన ప్రాధాన్యతను వివరిస్తూ ఫ్రెండ్స్ టు సపోర్ట్ సేవలు ఎలా వినియోగించుకోవాలో వెల్లడిస్తోందన్నారు. ఈ సంస్థ యాప్, వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్న సేవలు ఎందరో ప్రాణాలను నిలిపాయని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంస్థ జోనల్ కో ఆర్డినేటర్ గుమ్మళ్ల శివ ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ అఖిలాష్, విశాఖ సమన్వయ కర్త విజయ బాబులతో పాటు సంస్థ ప్రతినిధులు సనంద్, రాజు, పెండెం స్వామి, శ్రీ హరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని చూసి మరో చాన్స్ ఇవ్వండి




సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

**ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**

కాకినాడ రూరల్: మండలంలోని గంగనాపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే కురసాల కన్నబాబు గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి గ్రామ సచివాలయం–1 పరిధిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేసి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. సర్పంచ్ గీసాల మహాలక్ష్మి ఆధ్వర్యంలో జేసీఎస్ మండల కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొనగా కన్నబాబు మాట్లాడుతూ గంగనాపల్లిలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. పార్టీ నాయకుడు గీసాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, సీనియర్ నాయకులు పుల్లా శ్రీరామచంద్రమూర్తి, ఉప సర్పంచ్ ముమ్మిడి సుభాష్, ఎంపీటీసీ చవ్వాకుల గనిలక్ష్మి, మాజీ సర్పంచ్ నరేశాల రాధాకృష్ణ, పాండ్రంగి రాజు, వైఎస్సార్ సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశు వారోత్సవాలు ప్రారంభం



వారోత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ లావణ్యకుమారి, మాణిక్యాంబ

కాకినాడ క్రైం: నవజాత శిశు వారోత్సవాలను జీజీహెచ్‌లోని పీడియాట్రిక్స్ వార్డులో ప్రారంభించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి, పీడియాట్రిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ మాణిక్యాంబ సంయుక్తంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ లావణ్యకుమారి, ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ కార్యక్రమం జరగనుందన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని అన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దేవీ మాధవి, ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ ఉమామహేశ్వరరావుతో పాటు ఆర్ఎంవో డాక్టర్ రవికుమార్, పీడియాట్రిక్స్ యూనిట్ చీఫ్‌లు వీరభద్రరావు, ఖలీల్, విజయభాస్కర్, రాంబాబు, మాధవి, విద్య, విజయలతో పాటు పీజీలు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నటుడు కృష్ణకు నివాళిగా అన్నదానం

కాకినాడ సిటీ: దివంగత సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా కాకినాడ సూర్యారావుపేట కొత్తపేట కృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోర పెద్దిరాజు, బోర మల్లయ్య, ఉప్పాడ అప్పారావు, పిల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 2 నుంచి సరస్వతీ గానసభ వార్షికోత్సవాలు

బోట్‌క్లబ్: సరస్వతీ గాన సభ 120వ వార్షిక సంగీత, నృత్య నాటకోత్సవాలు డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్నట్టు గానసభ గౌరవ అధ్యక్షురాలు పెద్దాడ సూర్యకుమారి తెలిపారు. స్థానిక ఆమె నివాసంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 2న సాయంత్రం 6.30 గంటలకు చెన్నైకు చెందిన మాడభూషి మూర్తి బృందం కూచిపూడి నృత్యం జరుగుతుందన్నారు. 3న సాయంత్రం కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత సంగీత కళానిధి పద్మభూషణ్ సుధా రఘునాథన్ గాత్ర కచేరి జరుగుతుందన్నారు. 4న సాయంత్రం శాస్త్రీయ భక్తి గీతమాలిక ఉంటుందన్నారు. కుమారి సూర్యగాయత్రి గాత్ర కచేరీ ఉంటుందన్నారు. సంగీత అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు.

## అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం

బోట్‌క్లబ్: కార్తికమాసం సందర్భంగా స్థానిక రిజర్వులైన్ అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామికి బుధవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. అడబాల శ్రీరామ్ స్వామి ఆధ్వర్యంలో ఈ అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

## ముందస్తు రబీపై విస్తృత ప్రచారం చేయాలి



నడకుదురు సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ బాబూరావు

కరప: రబీలో పూర్తి ఆయకట్టుకు అనుమతించాని, సాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ముందస్తు సాగుచేపట్టాలని విస్తృత ప్రచారం చేసి, రైతులకు అవగాహన కల్పించాలని కరప సబ్‌డివిజన్ ఏడీఏ కె.బాబూరావు కోరారు. నడకుదురులోని ఏడీఏ కార్యాలయంలో బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని కరప, కాజులూరు, తాళ్లరేవు మండలాల వ్యవసాయ సహాయకులు, పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీరు సక్రమంగా సరఫరా చేసేందుకు డిసెంబర్ మొదటి వారంలో వ్యవసాయ సహా ముందే రైతుల నారుమడులను కాలువల్లో పూడికతీత, మరమ్మతులు చేపట్టి పూర్తిచేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో బొండాలు (ఎంటీయూ–3626) రకం ఎక్కువగా సాగుచేయనున్నారన్నారు. రైతులందరూ ఖరీఫ్ కోతలు పూర్తి చేసిన వెంటనే డిసెంబరు మొదటివారం లోనే నారుమళ్లు కానీ, వెదజల్లు కానీ పూర్తి చేసేలా రైతులను చైతన్య పరచాలన్నారు. దీనివల్ల మార్చి నెలాఖరు నాటికి కోతలు పూర్తవుతాయన్నారు. ఆర్బీకేల్లో సమావేశాలు నిర్వహించి ముందస్తు రబీపై రైతులను అప్రమత్తం చేయాలని ఏడీఏ సూచించారు. ఆత్మా ఎవికేరంగా వర్కుటీ బోర్డు సభ్యుడు చింతా ఈశ్వరరావు, కాజులూరు మండల ఏపీబీ చైర్మన్ జి.బుల్లిరాజు, జిల్లా ఏపీబీ సభ్యుడు బొండా సూర్యనారాయణ, పిళ్లా సుబ్రహ్మణ్యం, నీటిసంఘాల మాజీ అధ్యక్షుడు చిట్టూరి రామచంద్రరాజు, బండే పట్టాభిరామయ్య, రావుల ప్రసాద్, ఎంపీఏలు ఏవీ రాజేష్, అశోక్, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.